మహిళా పక్షపాతి సీఎం జగన్

- జగన్ హయాంలో ఆడపడుచులకు పెద్దపీట
- ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు మెగా చెక్కును ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సొంత కుటుంబంలో వారే తోబుట్టువులకు సహకరించాలంటే వెనుకాడుతున్నారని అలాంటిది రాష్ట్రంలోని మహిళలందరికీ నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎటువంటి పక్షపాతం లేకుండా ఆర్థిక సహాయం అందిస్తున్నారని అన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం కోసం మహిళల డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని నమ్మించి మోసం చేశాడని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని


మెగా చెక్కును పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు


హాజరైన స్వయం సహాయక సంఘాల సభ్యులు

తెలిపారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని స్వయం సంఘాలకు మూడవ విడత వైఎస్సార్ ఆసరా పథకం ద్వార 29 కోట్ల 58 లక్షల రూపాయలు అందించామన్నారు. పక్షపాతం లేకుండా రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ఆదరించాలన్నారు. ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, కుటుంబాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం తద్వార దేశం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో సీఎం జగన్ ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరుపై అందిస్తున్నరని అన్నారు. అంతకుముందు మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. ఎంపీపీ చీర్ల నాగమ్మ, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు టి.కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు ఎస్పీ జయపాల్‌రెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, పోలి పాపిరెడ్డి, ఆళ్ల అపర్ణ, అమరేశ్వర్‌రెడ్డి, సుంకేసుల రఫీ, ముక్కా రమేష్‌కుమార్‌రెడ్డి, వెలుగు ఏరియా కో–ఆర్డినేటర్ వెంకటేశ్వరులు, తహసీల్దార్ పీర్‌మున్ని, ఎంపీడీఓ విజయారావు, ఏపీఎం అర్ముగం, ఎంపీటీసీలు రోహిణి కూమార్‌రెడ్డి, కాగితపు సుజాత, దుర్గప్రసాద్, అమృతాల విజయ్‌కుమార్ కో–ఆప్షన్ మెంబర్ షేక్ మౌలా పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి సహకరించండి

మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి సహకరించాలని వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఓజీ శ్రీనివాసులు రెడ్డి ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఓజీ శ్రీనివాసులు రెడ్డి గృహంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డిలు పలు అభివృద్ధి విషయాలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఓజీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతన బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు హాస్టల్ వసతి గృహం ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మాజీ సింగల్‌విండో అధ్యక్షుడు టి.కృష్ణారెడ్డి, వైకోట సర్పంచ్ మల్లం ఈశ్వరయ్య పాల్గొన్నారు.

గోశాలకు గడ్డి అందజేత


గడ్డిని అందజేస్తున్న బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు తదితరులు

సిద్దవటం : మండలంలోని శాఖరాజుపల్లె గ్రామ పంచాయతీ మోదీన్‌సాబ్‌పల్లె గ్రామంలో ఉన్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి గోశాల ట్రస్టుకు ఒక ట్రాక్టర్ గడ్డిని సోమవారం అందజేశామని బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ కమాండెంటు కె. వెంకటరెడ్డి, బెటాలియన్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎం.వి. శివారెడ్డిలు సంయుక్తంగా గడ్డిని కొనుగోలు చేశారన్నారు. ఈ గడ్డిని గోశాల ట్రస్టు చైర్మన్ ఆర్. వెంకట నరసింహ స్వామికి అందజేశామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వెంకటరెడ్డి, బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అర్జీదారులకు అన్నదానం


అర్జీదారులకు అన్నం వడ్డిస్తున్న మహమ్మద్‌ఖాన్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

రాయచోటి అర్బన్ : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 13వ వారం కలెక్టరేట్‌లో అన్నదానం నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డి ప్రోత్సాహంతో వైఎస్‌ఆర్‌సీపీ నేతల ఆర్థిక సౌజన్యంతో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల్లో నిర్వహించే గ్రీవెన్స్ సెల్‌కు హాజరయ్యే వారికి ఉచితంగా అన్నదానం చేస్తున్నారు. సోమవారం రోజున జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన అర్జీదారులకు అన్నదానం చేశారు. రుచికరమైన భోజనంతో పాటు అరటిపండును అందజేశారు. కార్యక్రమంలో బేపారి మహమ్మద్‌ఖాన్, సంబేపల్లె సర్పంచ్ అంచల రామచంద్ర, నల్లగంగమ్మ తల్లి స్టోన్‌క్రషర్ యజమాని గడికోట చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్యే పీఏ నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ


పరీక్ష సామగ్రి అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

రాజంపేట రూరల్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 156 మంది విద్యార్థులకు లయన్ డాక్టర్ ఎస్ బాలరాజు ఆర్థిక సహకారంతో పరీక్ష సామగ్రి అందజేశారు. సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వై.సుబ్రమణ్యం రాజుతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ షేక్ అబ్దుల్లా, లయన్ సీనియర్ నాయకులు పి.రమేష్ నాయుడు, ఎ.వెంకటసుబ్బయ్య, సెక్రటరీ రవిప్రకాష్, ట్రెజరర్ నరసింహరాజు, ప్రసాద్ రాజు, హెడ్‌మాస్టర్ రఘునాథరాజు, ఉపాధ్యాయులు చక్రధర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

గరుడసేవలో పద్మశాలీలు పాల్గొనాలి


విజయలక్ష్మికి మెమెంటోను అందిస్తున్న పద్మశాలీలు

పుల్లంపేట : ఒంటిమిట్ట కోదండరామాలయంలో ఏప్రిల్ 4వ తేదీన నిర్వహించనున్న గరుడ సేవలో పద్మశాలీలు పాల్గొనాలని రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి కోరారు. సోమవారం పుల్లంపేటలోని ఎస్‌బీవీడీ సభా ఉన్నత పాఠశాలలో ఆమె పద్మశాలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 4న ఒంటిమిట్టలో జరగనున్న గరుడసేవలో పద్మశాలీలు పాల్గొని సీతమ్మవారికి చీరె, సారె అందించాలన్నారు. అనంతరం పద్మశాలీలు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలీలు జానకిరామయ్య, బోడా శివయ్య, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, రాంబాబు, బాలాజీబాబు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

చలాన్‌ల చెల్లింపునకు స్పెషల్ డ్రైవ్

చిన్నమండెం : గతంలో చలాన్‌లు నమోదై చెల్లించని వారికోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు. చలాన్‌లు చెల్లించకుంటే బండిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ నిబంధనలు పాటిస్తూ వాహనాన్ని నడపాలన్నారు. అలాగే ప్రతి వాహనదారుడు లైసెన్సు, ఇన్సూరెన్సులను తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన సూచించారు.

ఒంటిపూట బడులు నిర్వహించాలి

రాయచోటి అర్బన్ : ఎండలు మండిపోతున్న తరుణంలో ప్రభుత్వం వెంటనే ఒంటిపూట బడులను నిర్వహించాలని ఐఎఫ్‌ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శెట్టిపల్లె సాయికుమార్ డిమాండ్ చేశారు. ఎండలు వేసవిని తలపిస్తూ మండిపోతుండటంతో చిన్నారులు పలురకాల అవస్థలకు గురవుతున్నారన్నారు. చిన్నారులకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఒంటిపూట బడులను నిర్వహించాలంటూ డిమాండ్ చేశారు. సమావేశంలో ఆయనతో పాటు ఐఎఫ్‌ఎస్ రాయచోటి నేతలు ప్రశాంత్, భూషణ్, సాయి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

30న వైభవంగా సీతారాముల కల్యాణం

రామాపురం : సోమారాయునిపేటలో వెలసిన శ్రీ అభయహస్త ఆంజనేయస్వామి దేవాలయంలో 30న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యుడు ప్రభాకర్, చింతల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. 30వ తేదీ ఉదయం అభిషేకం, కల్యాణం, తదుపరి అన్నదానం ఉంటుందన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రాయచోటి : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలా మారిందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం రూ.6.14 లక్షల విలువ చేసే చెక్కులను ఎనిమిది మంది లబ్ధిదారులకు అందజేశారు. రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామం వైకుంఠరాచపల్లెకు చెందిన కొండూరు సుబ్బరామరాజు, చిన్నమండెం మండలం తిమ్మారెడ్డిగారిపల్లెకు చెందిన దేసిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, రామాపురం మండలం బండపల్లె గ్రామం దూదేకులపల్లెకు చెందిన కల్లూరు జయానుబీ, నల్లగుట్టపల్లె బీసీ కాలనీకి చెందిన బత్తుల సరోజమ్మ, పాలన్నగారిపల్లెకు చెందిన కోటకొండ వీరనాగులు, గాలివీడు మండలం అరవీడు గ్రామం లక్కావాండ్లపల్లెకు చెందిన యేటం చెన్నారెడ్డి, వెలిగల్లుకు చెందిన షేక్ అబ్దుల్ మునాఫ్, లక్కిరెడ్డిపల్లె మండలం పందిళ్లపల్లె గ్రామం సోమలవాండ్లపల్లెకు చెందిన కొక్కంటి శివారెడ్డిలకు చెక్కులను అందజేశారు.


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి

రాయచోటి టౌన్ : ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి సాయిరాం పురుషోత్తంకు సూచించారు. సోమవారం రాత్రి ఎమ్మెల్యేని కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

చిరుధాన్యాలపై గర్భిణులకు అవగాహన


రాజంపేట రూరల్‌లో...


పెనగలూరు: గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పెనగలూరు : పోషక పదార్థాలలో చిరుధాన్యాలు రారాజు వంటివని ఐసీడీఎస్ చక్రంపేట సెక్టార్ సూపర్‌వైజర్ ఆర్.వసుంధరమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె చిరుధాన్యాలు విశిష్టత గురించి ఆమె మాట్లాడుతూ పోషక్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలు గురించి గర్భిణులకు ఆమె అవగాహన కల్పించారు. ముఖ్యంగా రాగులు, సజ్జలు లాంటి చిరుధాన్యాలు మానవ ఆరోగ్యానికి ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు ఈ చిరుధాన్యాలు ఉపయోగించడం వలన వారి ఆరోగ్యం చాలా బాగుంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన

రాజంపేట రూరల్ : పోషన్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా ఆకేపాడు సెక్టార్ పరిధిలోని ఆకేపాడు సచివాలయంలో సోమవారం రక్తహీనత, చిరుధాన్యాలపై కిశోర బాలికలకు, గర్భిణులు, బాలింతలకు సీడీపీఓ పి.నిర్మల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆకేపాడు సెక్టార్ సూపర్‌వైజర్ కె.రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీఓ నిర్మల ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం భారతి, మెడికల్ ఆఫీసర్, అంగన్‌వాడీలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జీఓ. 52ను రద్దు చేసేవరకు పోరాటం

రాయచోటి అర్బన్ : బోయ, బొంతు, వాల్మీకి కులాలను ఎస్టీల్లోకి చేరుస్తూ విడుదల చేసిన జీఓ.52ను రద్దు చేసేవరకు తమపోరాటం ఆగదని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు విశ్వనాథనాయక్ అన్నారు. జీఓ నం.52ను రద్దుచేయాలంటూ సోమవారం ఉదయం గిరిజన సంఘాల నేతలు, కార్యకర్తలు కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జాతీయ రహదారి వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథనాయక్ మాట్లాడుతూ జీఓ. నం.52 వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తే పాలకులు పోలీసుల ద్వారా గిరిజన నేతలను గృహ నిర్బంధం, పోలీస్‌స్టేషన్‌లకు తరలించడం, గిరిజన తండాల చుట్టు పోలీసు పహారాను ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అనంతరం గిరిజన సంఘాల నేతలు శంకర్‌నాయక్, అమ్రునాయక్, రామమూర్తినాయక్, దివాకర్‌లు మాట్లాడారు. జీఓను ఉపసంహరించుకోకుంటే రాబోయే ఎన్నికల్లో గిరిజనుల సత్తా ఏమిటో చూపిస్తామంటూ వారు హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నేతలు నారాయణ, జగన్, శ్రీను, ఆనంద్‌నాయక్‌తో పాటు పలువురు గిరిజనులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న గిరిజన నాయకులు

విగ్రహ ప్రతిష్టలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

పుల్లంపేట : పుల్లంపేట మండలంలోని బోటుమీద పల్లి గ్రామంలో రూ. 2 కోట్లతో నిర్మించిన శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో శ్రీకృష్ణుని ఆలయం నిర్మించడం ఎంతో శుభపరిణామమన్నారు. ఇంతపెద్ద దేవాలయం గ్రామస్తులు సహకారంతో నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం వేద పండితులు ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి, ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డిలను ఆశీర్వదించారు. మధ్యాహ్నం అన్నదానంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీకృష్ణుని గ్రామోత్సవం నిర్వహించారు.


విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తదితరులు

రోడ్డుపై మట్టిని తొలగించిన అధికారులు


మట్టిని తొలగిస్తున్న పోలీసులు

రాయచోటి టౌన్ : పట్టణంలోని ప్రధాన రహదారిలో గుర్తు తెలియని వ్యక్తులు వేసిన మట్టిని అధికారులు తొలగించారు. సోమవారం ఠాణా వద్ద నుంచి సుబేదారి మండీల వరకు రోడ్డుపై వేసిన మట్టిని తొలగించే కార్యక్రమాన్ని అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి దగ్గరుండి చేశారు. రోడ్డుపైనే మట్టి దిబ్బగా పేరుకు పోవడంతో పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తడంతో వారు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన పోలీసులు మున్సిపల్ సిబ్బందితో కలసి మట్టిదిబ్బలను తొలగించారు. సీఐ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇకపై రోడ్డు మీద మట్టి వేస్తే కఠిన చర్యలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నరసింహారెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల మోములో చిరునవ్వులు చూడాలి

- అదే తమ ప్రభుత్వ ఆశయం
- చంద్రబాబు నక్కజిత్తు ఆలోచనలను ప్రజలు విశ్వసించరు
- ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి


నందలూరు: విగ్రహప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా, ఆయన సోదరుడు మధురెడ్డి


రాజంపేట టౌన్: జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

రాజంపేట టౌన్ : రాష్ట్రంలోని ప్రతి మహిళ మోములో చిరునవ్వు చూడాలన్నదే సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆసరా లబ్ధిదారులకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, గ్రామీణ ప్రాంతాల్లోని లబ్ధిదారులకు సీటీ కల్యాణ మండపంలో సోమవారం ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మహిళలనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో సీఎం అన్ని పథకాలను మహిళలే లబ్ధిపొందేలా రూపొందించారన్నారు. ఫలితంగా గత నాలుగు సంవత్సరాల్లో పేద, మధ్య తరగతికి చెందిన ప్రతి కుటుంబంలోని మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించే దిశగా పయనిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల సమయంలో రూ.25వేల కోట్లకు పైగా అప్పులు తెచ్చి ఓట్ల కోసం పసుపు కుంకుమ కింద డబ్బులు ఇచ్చారని, అయితే మహిళలు ఆ ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వేసి బాబు నక్కజిత్తుల తెలివితేటలకు బుద్ధి చెప్పారన్నారు. ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల నగదును సీఎం బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు మేలు చేయడం చంద్రబాబునాయుడుకు ఏమాత్రం ఇష్టం లేదని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతుండటం బాబు మొసలి కన్నీరు కార్చుతున్నాడని, ప్రజలు నమ్మవద్దని తెలిపారు. అంతకుముందు మహిళలు జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర వీవర్స్ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు సత్యనారాయణ, రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలి సుబ్బారెడ్డి, కొండూరు శరత్‌కుమార్ రాజు, దాసరి చిదానంద్‌గౌడ్, గోవిందు రాజేశ్వరి, హస్తవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, సత్యాల రామకృష్ణ, డి.భాస్కర్‌రాజు, మిర్యాల సురేఖ, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, దాసరి పెంచలయ్య పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

నందలూరు(రాజంపేట) : తన స్వగ్రామమైన చెన్నయ్యగారిపల్లె దళితవాడలోని నూతన రామాలయంలో సీతారామలక్ష్మణ, ఆంజనేయ విగ్రహప్రతిష్టకు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే వెంట సిద్దవటం ఇన్‌చార్జి మేడా మధుసూదన్ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంపీపీ గడ్డం జనార్దన్‌రెడ్డి, వైసీపల్లె ఎంపీటీసీ మల్లికార్జునరెడ్డి, ముమ్మడి మదన్‌రెడ్డి, లక్ష్మీనరసయ్య, ఎంపీటీసీ పెంచలయ్య, ఉమామహేశ్వరరెడ్డి, నాయకులు గంగయ్య, నాగయ్య, ఓబయ్య, ప్రసాద్, బుజ్జయ్య, మునయ్య, లక్ష్మీనారాయణ, చంద్ర, వేణుయాదవ్, శంకరరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, భాను పాల్గొన్నారు.

రేపు ఒంటిమిట్టలో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పర్యటన

ఒంటిమిట్ట : మండలంలో నేడు(మంగళవారం) ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పర్యటించనున్నారని రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం, అనంతరం 10:30 గంటలకు వెలుగు ఆఫీస్ ఆవరణలో ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలకు సంబంధించి వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి హాజరవ్వనున్నట్టు పేర్కొన్నారు.

వేలంలో పంచాయతీకి ఆదాయం

లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని బస్టాండ్ గేటు, పంచాయతీ అద్దె గదులకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ అహల్య, ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఈఓపీర్డీ పట్నాయక్‌ల ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో బస్టాండ్ గేటుకు సంబంధించి రూ. 3,72,000లు, నాలుగు అద్దె గదులకు రూ.17,600లు నలుగురు వ్యక్తులు దక్కించుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంలో..

రాయచోటి టౌన్ : రాయచోటి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు ఎక్సైజ్ నేరాలపై సీజ్ చేసిన వాహనాలను వేలం వేయడం ద్వారా ప్రభుత్వానికి రూ.2,76,500 ఆదాయం వచ్చిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండెంట్ మధుసూధన్ తెలిపారు. సోమవారం రాయచోటి ఎస్‌ఈబీ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో మొత్తం 10 స్కూటర్లు, ఒక ఆటోను వేలంలో ఉంచారు. అధికారుల అంచనా ప్రకారం ఈ 11 వాహనాల విలువ మొత్తం రూ.1,83,950లుగా అంచనా వేశారు. అయితే వేలం పాట నిర్వహించడం వలన అంతకు రెట్టింపుగా (50శాతం) రూ.2,76,500లు వచ్చిందని తెలిపారు. ఈ వేలం పాటలో రాయచోటి ఎస్‌ఈబీ అధికారి ధీరజ్‌కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ మురళికృష్ణ

చిట్వేలి : వేసవి దృష్ట్యా తహసీల్దారు కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా అధికారుల సూచన మేరకు చలివేంద్రం ఏర్పాటు చేశామని తహసీల్దార్ మురళికృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద కుండలను ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.

పెనగలూరు : మండలంలోని నారాయణ నెల్లూరులోని ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన మినరల్ వాటర్ చలివేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ శ్రీధర్ రావు ప్రారంభించారు. కళాచంద్ర ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తూ వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో హర్షణీయమన్నారు. కొత్తపల్లి సుబ్బరాయుడు, శంకరమ్మల జ్ఞాపకార్థం వారి తనయుడు కళాచంద్ర మినరల్ వాటర్ చలివేంద్రాన్ని గత 8 సంవత్సరాలుగా వేసవి కాలంలో ప్రారంభిస్తున్నారని వారన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ చంద్రమౌళి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తోట పిచ్చయ్య, భాస్కర్ రాజు, గ్రామస్తులున్నారు.

పోలవరం ఎత్తు తగ్గిస్తే పోరాటం ఉధృతం

రాయచోటి అర్బన్ : జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు నిర్ణయాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 2005లో ప్రారంభించబడి, 2014లో జాతీయ హోదాను పొందిన పోలవరం ప్రాజెక్టు కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైందన్నారు. పైగా ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తామని కేంద్రం ప్రభుత్వం పెద్దలు మాట్లాడుతుంటే రాష్ట్రప్రభుత్వం ఈ అంశంపై నోరు మెదపకపోవడం దారుణమన్నారు. పోలవరం ప్రాజెక్టును 150 అడుగుల నుండి 90 అడుగుల ఎత్తుకు కుదిస్తే నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయి బ్యారేజీగా మారి రాయలసీమ రైతాంగం ఎక్కువగా నష్టపోతుందన్నారు. ఇదే సమయంలో కర్నాటకలో ఎగువభద్ర ప్రాజెక్టును జాతీయహోదా కల్పించి నిర్మిస్తుంటే ఏపీ ప్రభుత్వం మిన్నకుంటుండటం తగదన్నారు. జిల్లాలోని అన్నమయ్య, పింఛా జలాశయాలు వరద తాకిడికి కొట్టుకుపోవడానికి ఇసుకాసురుల ధన దాహానికి ప్రభుత్వం తలవంచడమేనని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, జిల్లాకార్యవర్గ సభ్యులు తోపు కృష్ణప్ప, సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మనోహర్‌రెడ్డి, మండెం సుధీర్, మురళి, విశ్వనాథనాయక్, ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళీక్రిష్ణ, రంగారెడ్డి తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్రనేత ఈశ్వరయ్య

జగన్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

గాలివీడు : మహిళలకు జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 31వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని గాలివీడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి లబ్ధిదారులకు అందజేయనున్నారని ఎంపీపీ తెలిపారు. సోమవారం ఆయన ఆసరా కార్యక్రమం ఏర్పాట్లపై ఎంపీడీఓ శేఖర్ నాయక్, ఏపీఎం రెడ్డయ్యలతో చర్చించారు. సభకు దాదాపు 3వేల మందికిపైగా వచ్చే అవకాశం ఉందని, సభా ప్రాంగణంలో షామియానాలు ఏర్పాటు చేయాలని, అలాగే ఎండలు అధికంగా ఉన్నందున నీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, మండల వైఎస్సార్‌సీపీ నాయకుల సమన్వయంతో ఆసరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి కృషి చేయాలి

రాయచోటి టౌన్ : స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి కృషి చేయాలని స్కౌట్స్ అధికారులను జిల్లా విద్యాశాఖాధికారి సాయిరాం పురుషోత్తం ఆదేశించారు. సోమవారం మదనపల్లె డివిజన్‌లోని కబ్ మాస్టర్లతో స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి డీఈఓను కలిశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ అకాడమిక్ ఆధారంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ సేవాభావం అలవడతాయన్నారు. అనంతరం డీఈఓను వారు సన్మానించారు. కబ్ మాస్టర్లు ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, భూపతి, లక్ష్మీపతి, విద్యాధర్, చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.


డీఈఓను సన్మానిస్తున్న కబ్ మాస్టర్లు

దాడి చేసిన మహిళలపై కేసు

కలకడ : మండలంలోని ఎనుగొండపాళ్యెం పంచాయతీ కుమ్మరపల్లెకు చెందిన గుర్రంకొండ వెంకట్రమణ భార్య వెంకటలక్ష్మమ్మను అదే గ్రామానికి చెందిన గుర్రంకొండ రెడ్డెమ్మ, రెడ్డెమ్మ కుమార్తె లక్ష్మీదేవిలు ఈనెల 22తేదీన దుర్భాషలాడి కొట్టి గాయపరిచారు. గాయపడిన వెంకటలక్ష్మమ్మను చికిత్స నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన చికిత్సకోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు రెడ్డెమ్మ, లక్ష్మీదేవిలపై కేసు నమోదు చేశారు.